క్లుప్తంగా

సీపీఆర్‌పై శిక్షణ



సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న వైద్యుడు

చెన్నూర్‌రూరల్: మండలంలోని అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీలో శనివారం గుండెపోటు నుంచి మనిషిని కాపాడుకోవడానికి సీపీఆర్ చేసే విధానంపై వైద్యుడు రాజేష్ ఏఎన్‌ఎంలకు, ఆశలకు శిక్షణ ఇచ్చారు. మనిషికి గుండెపోటు వచ్చినప్పుడు ఊపిరి నిలపడానికి సీపీఆర్ ఎలా చేయాలో తెలియజేశారు. వైద్యుడు ముస్తా, హెచ్‌ఈవో జగదీశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే చర్యలు

చెన్నూర్: గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నూర్ సీఐ వాసుదేవరావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి విద్యార్థులు, యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ప్రజల రక్షణకే పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. ఎలాంటి సమస్యలు వచ్చినా, ప్రజలు నేరుగా పోలీసులను ఆశ్రయించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైలు మహేందర్, శ్వేత ఉన్నారు.

పన్ను సకాలంలో చెల్లించాలి

నస్పూర్: ఆస్తి పన్ను చెల్లించాల్సిన వారు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్ కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం పర్యటిస్తూ ఆస్తి పన్ను చెల్లించని వారు ఈ నెల 31వ తేదీలోపు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్తి పన్ను చెల్లించుటకు ఏడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పన్నును సకాలంలో చెల్లించని వారిపై 2019 మున్సిపల్ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు బిల్‌కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'బీసీలకు అన్యాయం'

పాతమంచిర్యాల: డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం జరిగిందని తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యక్షుడు వైద్య భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో 16శాతం మాత్రమే బీసీలను ఎంపిక చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లబ్ధిదారుల కన్నా మూడురెట్లు బీసీలు ఎక్కువగా ఉన్నారని, బీసీలకు జనాభా ప్రాతిపదికన ఇళ్ల కేటాయింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పూర్తి చేయించాలి

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో నిర్మించే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఏళ్ల గడుస్తున్నా, పూర్తి కావడం లేదని దీంతో ఇళ్ల కోసం పేదలు ఎంతో ఆశగా ఎదురుచూసి నిరాశ చెందుతున్నారని బీజేపీ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు కొయ్యల ఏమాజీ తెలిపారు. కన్నాల శివారులో శనివారం అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను బీజేపీ శ్రేణులు పరిశీలించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్గం తిరుపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవరెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ సంయుక్త కన్వీనర్ రాజులాల్ యాదవ్, శ్రావణ్‌కుమార్, నర్సింగ్ ఉన్నారు.

విజయవంతం చేయండి

పాతమంచిర్యాల: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 25న జిల్లా కేంద్రంలో నిర్వహించే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్ల ఆశయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని చార్వాకట్రస్టు భవన్‌లో శనివారం చైతన్యయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ప్రకాష్, అశోక్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.కత్తి వెంకటస్వామిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు

బెల్లంపల్లి: ఏఐసీసీ ఓబీసీ విభాగం జాతీయ సమన్వయకర్త, ప్రొ.కత్తి వెంకటస్వామిని శనివారం బెల్లంపల్లిలో కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు నాతరి స్వామి కలిశారు. కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వెంకటస్వామి సూచించినట్లు స్వామి తెలిపారు.

మాలలు ధరించి..దీక్షలు బూని



దండేపల్లి: మండలంలోని గూడెం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పలువురు భక్తులు హనుమాన్ దీక్షా మాలాధారణ గావించారు. 21రోజుల దీక్షకు సంబంధించి సుమారు వందకు పైగా భక్తులు మాలాధారణ చేసుకున్నట్లు అర్చకులు తెలిపారు. మాలాధారణ అనంతరం భక్తులు గుట్టపై గల సత్యదేవుని దర్శించుకున్నారు.

రక్షణతో పని చేయాలి

- జీఎం(సేఫ్టీ) గురువయ్య



మందమర్రిరూరల్: జీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

శ్రీరాంపూర్: కార్మికులు రక్షణతో పని చేయాలని కార్పొరేట్, జీఎం(సేఫ్టీ) కే గురువయ్య తెలిపారు. సీసీసీ గెస్టుహౌజ్‌లో సింగరేణి సివిల్ డిపార్టుమెంట్ అధికారులకు, కాంట్రాక్టర్లకు, సూపర్‌వైజర్లకు, ఉద్యోగులకు శనివారం రక్షణపై అవగాహన కల్పించారు. కంపెనీలో గనులతో పాటు సివిల్ డిపార్టుమెంట్‌లలో కూడా రక్షణ వారోత్సవాలు నిర్వహించడం ఇదే మొదటిసారన్నారు. ప్రతి డిపార్టుమెంట్‌లో పని చేసే ఉద్యోగి రక్షణతో పనిచేస్తేనే ప్రమాదాలకు లోనుకాకుండా ఉంటారన్నారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ ప్రకారం పనిచేయాలన్నారు. జీరో ప్రమాదాల సింగరేణిగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) జాన్‌ఆనంద్, సివిల్ జీఎం రమేశ్‌బాబు, శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, డీజీఎం(సివిల్) శివరావు, డీజీఎం(క్వాలిటీ) నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సార్పీ 3 గని సందర్శన..

ఎస్సార్పీ 3 గనిని జీఎం(సేఫ్టీ) కే గురవయ్య సందర్శించారు. ఆయనతో పాటు శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డిలు కలిసి గనిలోకి దిగి పనిస్థలాల్లో రక్షణ చర్యలు పరిశీలించారు. ఏజెంట్ గోపాల్‌సింగ్, మేనేజర్ సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

'ప్రమాదాలు జీరో కావాలి'

శ్రీరాంపూర్: సింగరేణిలో ప్రమాదాల సంఖ్య జీరో కావాలని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం జాన్‌ఆనంద్ తెలిపారు. శనివారం ఆర్కే 5గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలు చేస్తే ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏరియా జీఎం సంజీవరెడ్డి, ఏజెంట్ ఏవీ రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్‌ఖాదీర్, గని రక్షణాధికారి శివయ్య పాల్గొన్నారు.



శ్రీరాంపూర్: మాట్లాడుతున్న జీఎం గురువయ్య

ఉద్యోగులు రక్షణ పరికరాలు ధరించాలి

మందమర్రిరూరల్: సింగరేణిలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రక్షణ పరికరాలైన హెల్మెట్, షూష్, రేడియం జాకెట్ ధరించాలని ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఏరియాలోని సివిల్ డిస్ట్రిబూషన్ కార్యాలయం వద్ద శనివారం ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు, ఎంవీటీసీలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి రక్షణ పరికరాలు ధరించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం కార్యాలయం నుంచి సీఈఆర్ క్లబ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. భద్రతపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ జీఎం ఓదెలు, డిప్యూటీ డీజీఎం (సివిల్) శ్రీనివాసులు, సివిల్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్స్ వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బదిలీ నిలిపివేయాలి

శ్రీరాంపూర్: ఆర్కే 6 గనిలో పని చేసే సుమారు 50మంది కార్మికులను ఆర్కే 7 గనికి డెప్యూటేషన్‌పై బదిలీ చేయడాన్ని నిలిపివేయాలని బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం రమేశ్ శనివారం ఆర్కే 6 గని అధికారులను కోరారు. కార్మికులను ఇబ్బందికి గురిచేసే ఈ బదిలీని ఆపకపోతే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, వినోద్‌కుమార్, కార్తికేయ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

నస్పూర్: మున్సిపాలిటీ పరిధిలోని సింగాపూర్, తాళ్లపల్లి రజక కులస్తులకు దోభీఘాట్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ కోరారు. సంఘం నాయకులతో కలిసి శనివారం ఆయన శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండలాధ్యక్షుడు రామస్వామి, సభ్యులు రవి, గణేశ్, సుజాత పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

మహిళలు రాణించాలి

శ్రీరాంపూర్: సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలు సొంత యూనిట్లు పెట్టుకొని రాణించాలని ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి తెలిపారు. సింగరేణిలో బ్యూటీషియన్ కోర్సు నేర్చుకున్న సుశీల నస్పూర్‌లో బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకోగా శనివారం రాధాకుమారి ప్రారంభించారు.

సింగరేణి పాఠశాలకు సామగ్రి అందజేత

నస్పూర్: సీసీసీ సింగరేణి పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.2.50లక్షల విలువ చేసే సామగ్రిని ఆ పాఠశాలకు అందజేశారు. పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి, ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్‌రావు చేతుల మీదుగా పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రాధాకృష్ణమూర్తికి ఆల్కా లైన్ వాటర్ ఫిల్టర్, లైబ్రరీ అల్మారాలు, లైబ్రరీ పుస్తకాలు, ప్రొజెక్టర్ రూం కంప్యూటర్, సౌండ్ సిస్టం, ప్రింటర్, స్మార్ట్ టీవీ తదితరాలను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో మహాసమ్మేళనం సమన్వయ కర్తలు రాజారెడ్డి, వాణి శ్రీ, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, కోశాధికారి సమ్మయ్య, సభ్యులు సురేందర్‌రెడ్డి, మల్లేశ్, శ్యాంసుందర్‌రెడ్డి, గోషిక మనోజ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

బెల్లంపల్లిరూరల్: అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారించడంలో ప్రజలు, అటవీ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించాలని అటవీశాఖ అభివృద్ధి సంస్థ బెల్లంపల్లి డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. మండలంలోని పాతబెల్లంపల్లి గ్రామ శివారులోని అటవీ ప్లాంటేషన్‌లో అగ్నిమాపకశాఖ సహకారంతో అగ్ని ప్రమాదాల నివారణపై శనివారం స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రావణి ముఖ్య అతిథిగా హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నాలు చేస్తూ అటవీ, అగ్నిమాపక శాఖల అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఎండాకాలంలో ఆకులు రాలి ఉండడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే అవి విస్తరించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వంటచెరుకు, ఇతర అవసరాల నిమిత్తం అటవీ ప్రాంతంలోకి వెళ్లి అగ్ని ప్రమాదాలు తలపెడితే కఠిన చర్యలుంటాయని తెలిపారు. ప్రజలు అటవీ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బెల్లంపల్లి అగ్నిమాపకశాఖ అధికారి అనిల్, అటవీ ప్లాంటేషన్ మేనేజర్లు జి.సురేష్‌కుమార్, లక్ష్మణ్, డిప్యూటీ మేనేజర్ నరేష్, సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జైపూర్ ప్లాంటేషన్‌లో ఉచిత వైద్యశిబిరం

జైపూర్: మండల కేంద్ర సమీపంలో గల నీలగిరి ప్లాంటేషన్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ, తెలంగాణ వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లాకు చెందిన వలస కూలీలు ఇక్కడ పని చేస్తుండగా వారి సౌకర్యార్థం వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి వైద్య పరీక్షలు చేశారు. పని ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వేసవి కాలంలో పాటించాల్సిన సూచనలు చేశారు. వైద్యపరీక్షల అనంతరం వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ శ్రావణి, వైద్యారోగ్య విభాగం జిల్లా కమ్యూనిటీ హెల్త్ అధికారి రాంమూర్తి, సబ్ యూనిట్ అధికారి గుండేటి నాందేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, ప్లాంటేషన్ మేనేజర్ సురేశ్ కుమార్, లక్ష్మణ్, ఏఎన్ఎం మల్లేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



కూలీలకు సూచనలు ఇస్తున్న శ్రావణి, రాంమూర్తి

నర్సరీల పరిశీలన

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లి నర్సరీ, పల్లె ప్రకృతివనాలను శనివారం ఎంపీడీవో ఎం.ఏ.అలీం పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, టీఏ, ఎఫ్ఏ, వనసేవకులకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నర్సరీ సంరక్షణ బాధ్యతలు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు నిత్యం పర్యవేక్షిస్తూ మొక్కలను కాపాడాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి,ఈజీఎస్ సిబ్బందిలు ఉన్నారు.

భీమారం: మండలంలోని మద్దికల్, కొత్తపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న నర్సరీను శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ సందర్శించారు. ఈ మేరకు ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి మొక్కనూ ఎండల నుంచి రక్షించే బాధ్యత కార్యదర్శులపైనే ఉందని పేర్కొన్నారు. ఇందులో ఎంపీవో సతీష్ రెడ్డి, సర్పంచ్ ఓడేటి వాణితో పాటు కార్యదర్శులు పాల్గొన్నారు.



మద్దికల్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

'చేయి చేయి కలిపి.. చేయూతనందించి'

నెన్నెల: మంల కేంద్రంలోని దుబ్బగూడం గ్రామానికి చెందిన గంట శంకర్–చిన్నక్కల కూతురు శ్యామల కొంత కాలంగా గర్భక్యాన్సర్‌తో బాధపడుతుంది. ఈ విషయాన్ని కొందరు యువకులు సోషల్ మీడియాలో ఆపన్న హస్తం అందించండి అంటూ పోస్టు చేయగా.. స్పందించిన కొందరు చేయూతనందించారు. కూలీకి వెళ్తేనే పూట గడిచే ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచి తమవంతు సాయంగా శనివారం రూ.20వేల నగదును ఆ గిరిజన నిరుపేద కుటుంబానికి అందజేశారు. ఆందోళన చెందవద్దంటూ అండగా ఉంటామని భరోసానిచ్చారు.

సంక్షిప్త వార్తలు

అభివృద్ధి పనులు నమోదు

భీమారం: గ్రామాల్లో వివిధ పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను మిషన్ అంత్యోదయ ద్వారా ఆన్‌లైన్ చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండల కార్యాలయంలో అన్ని గ్రామాల కార్యదర్శులతో కలిసి శనివారం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

జైపూర్: మండలంలోని వేలాల గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రం–1లో స్థానిక సర్పంచ్ ప్యాగ శ్యామల, ఉపసర్పంచ్ డేగ నగేశ్ ఆధ్వర్యంలో శనివారం గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కళావతి, అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి, ఆశకార్యకర్త రజిత పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భీమారం: మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో రూ.10లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శనివారం జెడ్పీటీసీ బుక్యా తిరుమల ప్రారంభించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వవిప్ బాల్క సుమన్ ప్రత్యేక చొరువ చూపి మండలంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు మంజూరు చేయిస్తున్నారన్నారు. రానున్న కాలంలో మండలంలోని అంతర్గత రోడ్లను, సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బుక్యా రాజ్‌కుమార్‌నాయక్, కార్యదర్శి రాజశేఖర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

నస్పూర్: పట్టణ పరిధిలోని నస్పూర్ షిర్కే కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ గణపతి శివ మార్కండేయ ఆలయానికి డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ రూ.30,116 నగదును ఆలయ కమిటీ సభ్యులకు శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సురేఖను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆర్థిక సాయం

దండేపల్లి: మండలంలోని ముత్యంపేటకు చెందిన కొండ వెన్నల వివాహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ శనివారం హాజరై, ఆమెను ఆశీర్వదించి, రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. మండలంలోని తాళ్లపేటకు చెందిన సుద్దాల సౌమ్య వివాహానికి స్థానిక ఎంపీటీసీ దంపతులు కంది హేమలత, సతీష్ రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కోటపల్లి: రాంపూర్ గ్రామానికి చెందిన మేకర్తి శ్యామ్‌కు సీఎం సహాయనిధి నుంచి రూ.34వేల చెక్కు మంజూరు కాగా శనివారం మండల యూత్ అధ్యక్షుడు విద్యాసాగర్ లబ్ధిదారుడికి అందజేశారు.

ఎన్సీపీ మండల అధ్యక్షుడి నియమాకం

కోటపల్లి: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన జుమ్మిడి సమ్మయ్యను నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ఎన్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ తెలిపారు.

చదువుతోనే మంచి భవిష్యత్

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

భీమిని: చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం 'మనఊరు–మనబడి'లో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుపై దృష్టి సారించి మంచి మార్కులు సాధించాలని సూచించారు. పదో తరగతి పరీక్షలు దగ్గరలో ఉన్నందునా, విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి 10/10 గ్రేడ్ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఆయన వెంట బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్‌గుప్తా, జడ్పీటీసీ కొటారపు సత్యనారాయణ, తహసీల్దార్ రాంచందర్, ఎంపీడీవో రాధాకిషన్, ముత్తాపూర్ సర్పంచ్ సుంకరి తిరుపతి, ఉపసర్పంచ్ గడ్డల వెంకటేష్, నాయకులు భీమాగౌడ్, రాజయ్య, సంతోష్ ఉన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- 'మనఊరు–మనబడి'తో మారిన రూపురేఖలు
- పద్దనపల్లి పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దివాకర్‌రావు



సరస్వతీ పూజలో ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): సీఎం కేసీఆర్ సంకల్పంతో సర్కారు బడులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ముస్తాబయ్యాయని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. హాజీపూర్ మండలం పద్దనపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం 'మనఊరు–మనబడి' కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులతో అందంగా తీర్చిదిద్దిన పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మనఊరు–మనబడి' కార్యక్రమం కింద పద్దనపల్లి యూపీఎస్ పాఠశాల ఎంపిక కాగా రూ.32లక్షలతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, జడ్పీటీసీ శిల్ప, రైతుబంధు సమితీ మండల కన్వీనర్ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ దివ్యజ్యోతి, ప్రధానోపాధ్యాయుడు మణికుమార్, ఎంఈఓ పోచయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు, సింగిల్ విండో చైర్మన్లు వెంకటేశ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

- మండలానికి వచ్చిన ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఎంఈఓ పోచయ్యను ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన బియ్యం సరఫరా అయ్యేలా చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి వినతిపత్రం ఇచ్చారు.

ఆధ్యాత్మికం

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ



విరాళం అందజేస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని కర్ణమామిడి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మూడు రోజులుగా కొనసాగుతుంది. వేదమంత్రోచ్ఛరణల మధ్య శనివారం హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, సర్పంచ్ కొట్టె మహేందర్‌తో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కర్ణమామిడి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖప్రేమ్‌సాగర్‌రావు దంపతులు హాజరై స్వామి వారిని దర్శించుకొని, రూ.75,116విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి, నాయకులు నర్సింహారావు, గడ్డం వెంకటేశ్, కుటుంబరావు, ప్రసాద్, రాజు, రాజన్న పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

మంచిర్యాలఅర్బన్: స్థానిక తిరుమలగిరి కాలనీలో శ్రీదేవి, భూదేవి వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా మనోహరశాస్త్రి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం జరిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ హరికృష్ణ, కమిటీ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి రాజన్న, సభ్యులు విజయబాబురావు, శ్రీనివాస్, రాంరెడ్డి, తిరుపతి, శ్రీనివాసరెడ్డి, రవి, శ్రీపతి బాబు, సాంబయ్య, భాగ్యలక్ష్మి, పద్మ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

21న బెల్లంపల్లి మున్సిపల్ తైబజారు వేలం

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపల్ కూరగాయల సంత(తై బజారు) వేలంను ఈ నెల 21న తేదీ మంగళవారం రోజున నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు వేలం ఉంటుందని, ఆసక్తి కలిగిన వ్యాపారులు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఎన్నికైనవారు తైబజారు వేలం రుసుములో 50శాతం అదే రోజు చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన 50శాతం రుసుము జూన్–2023 చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మందమర్రి సర్కిల్ సీఐగా మహేందర్‌రెడ్డి



మందమర్రిరూరల్: మందమర్రి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌గా మహేందర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని రామకృష్ణాపూర్, మందమర్రి, కాసిపేట, దేవపూర్ పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది బొకే అందించి అభినందనలు తెలిపారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ప్రజలు సహకరించాలని తెలిపారు.

ఘనంగా కాకతీయ హాస్పిటల్ ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, డాక్టర్ శ్రావణ్

పాతమంచిర్యాల: మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా ఇస్లాంపురలో నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ గ్యాస్ట్రో, లివర్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే దివాకర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ తూమాటి మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి గ్యాస్ట్రో, కాలేయ చికిత్స హాస్పిటల్ ప్రారంభించినట్లు, సామాన్యులకు అతి తక్కువ వైద్య ఖర్చులతో వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ యువ నాయకులు విజిత్‌రావు, కౌన్సిలర్ మీనాజ్, ఐఎంఏ అధ్యక్షులు కేవీఎల్ఎన్ మూర్తి, సీనియర్ వైద్యులు చంద్రదత్త్, రాంబాబు, పి.రమణ, ఎస్.మల్లేష్, సుఖభోగి వెంకటేశ్వర్లు, పటేల్, గోలి పూర్ణచందర్, విక్రమ్, తోగరి సుధాకర్, కస్ప వేణు, బండమనేని చంద్రశేఖర్, ఏఎల్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

మంచిర్యాలరూరల్ (హాజీపూర్): హాజీపూర్ మండలంలోని గుడిపేట లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ లబ్ధి పొందిన వారితో ముచ్చటిస్తూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.